# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 341 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 7 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణలో
# కొత్త రేషన్ కార్డులు

**ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం**

**డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు**



**హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ా4జ) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ (+=వీ), బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (వీ=వీ) వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా ా4జ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ు+జూదీ) ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.



## మోదీ విదేశీ పర్యటనలకు
# ఖర్చు రూ. 482.92 కోట్లు

**పెట్టుబడులు రూ.31.69 లక్షల కోట్లు**

**ప్రధాని మోడీ పర్యటనల ఖర్చు లెక్కలు వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన వివరాలను తాజాగా విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 నుంచి 2025 డిసెంబర్ వరకు ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై మొత్తం రూ.482.92 కోట్లు ఖర్చు అయ్యాయి. అదే సమయంలో భారత్‌కు 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంటే భారతీయ కరెన్సీలో సుమారు రూ.31.69 లక్షల కోట్లు. ప్రధాని విదేశీ పర్యటనలపై ఖర్చు చేసిన ఒక్కో రూపాయికి సుమారు రూ.66 వేలు విలువైన ఎఫ్‌డీఐలు భారత్‌కు వచ్చినట్లు ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాల గురించి రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా సమాధానం ఇచ్చారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని 2021లో చేసిన మూడు విదేశీ పర్యటనలకు రూ.36.12 కోట్లు ఖర్చు కాగా, 2022లో ఏడు పర్యటనలకు రూ.55.83 కోట్లు ఖర్చయింది. ఇక, 2023లో ఆరు పర్యటనలకు రూ.93.63 కోట్లు, 2024లో 11 పర్యటనలకు రూ.109.51 కోట్లు, 2025లో 11 పర్యటనలకు రూ.187.83 కోట్లు ఖర్చుయ్యాయి. ఇక, 2026లో ఇప్పటివరకు ఆరు పర్యటనలపై రూ.74.59 కోట్ల వ్యయం అయినట్టు తెలిపారు.

## జయశంకర్ సార్‌కు
# సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**


ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# జూరాలకు కొనసాగుతున్న వరద



**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు6(నమస్తే ఉదయం)**

గద్వాల ఎగువ ప్రాంతంలోని కర్ణాటక జలాశయాల నుంచి వస్తున్న నీటి ఉధృతితో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో గురువారం జూరాల అధికారులు 28 స్పీల్ వే గేట్లు ఎత్తివేసి 1,88,608 క్యూసెక్కుల నీటిని దిగువనకు విడుదల చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 అడుగులకు గాను ప్రస్తుత నీటిమట్టం 317.58అడుగులకు చేరింది పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి నిలువ 7.798 టీఎంసీలుగా నమోదయింది. జూరాలకు ఇన్ ఫ్లో 2,20,000 క్యూసెక్కులుగా ఉండగా దిగువకు శ్రీశైలం వైపు 2,20,558 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన నెట్టెంపాడు, బీమా ఎత్తిపోతల పథకాలతో పాటు కుడి, ఎడమ కాలువకు సాగు నీటిని యధావిధిగా విడుదల చేస్తున్నారు.



# వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

**మతపరమైన కమిటీలకు అధికారం లేదు**

**మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు**

**భోపాల్ ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

మసీదు కమిటీ ఫత్వాపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహాన్ని రద్దు చేసే అధికారం ఏ మతపరమైన సంస్థలు, కమిటీలు, లేదా సెమినరీలకు లేదని స్పష్టం చేసింది. కేవలం మసీదు కమిటీ జారీ చేసిన ఫత్వా ఆధారంగా వివాహ బంధం రద్దు అయినట్లు పరిగణించలేమని తేల్చిచెప్పింది. చట్టబద్ధమైన పక్రియను అనుసరించి ..మిగతా 2లో

# యూపీఐ పేమెంట్స్‌పై చార్జీలు




**కేంద్రం బిల్లులకు లోక్ సభలో ఆమోదం**

**రుసుం వసూలు చేసే అధికారం బ్యాంక్ లు, చెల్లింపు సంస్థలకు**

**సామాన్యులపై భారం లేకుండా చూసే అవకాశం**

**భారీ లావాదేవీలపైనే చార్జీలకు యోచన**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

దేశంలో డిజిటల్ చెల్లింపుల ముఖచిత్రాన్ని మార్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. యూపీఐ , రూపే కార్డు లావాదేవీలపై ఛార్జీలు విధించేందుకు బ్యాంకులు, చెల్లింపుల సంస్థలకు వెసులుబాటు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'పన్నులు, ఇతర చట్టాల (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం ఆమోదించింది. విపక్షాల ఆందోళనల మధ్యే గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ..మిగతా 2లో



## సీజేపీ దేశవ్యాప్త ప్రచారం..
# 'క్యా బోల్తీ పబ్లిక్'

**క్షేత్రస్థాయిలోకి అభిజీత్ దిప్కే**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

ప్రజలు ఎదుర్కొంటున్న రోజువారీ ఇబ్బందులు, వాస్తవ సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే గురువారం రోజున 'క్యా బోల్తీ పబ్లిక్' పేరుతో కొత్త దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రచారంలో 'విద్యా సంస్కరణలు' అనే అంశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో విద్య అనేది సామాన్యుడికి అందుబాటులో లేకుండా, అత్యంత ఖరీదైనదిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

"మొదటి తరగతి చదివించేందుకే ఏటా దాదాపు రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు ఫీజులు ..మిగతా 2లో

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**బుద్వేల్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం) :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి ఉత్సవాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యసాధనలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషించనుందని ఆయనన్నారు. ఈ రంగ అభివృద్ధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇతర పరిశోధనలను చేపట్టాలంటే కృత్రిమ మేధస్సు వినియోగానికి అవసరమైన మానవ వనరులు మరియు మౌలిక వసతుల కల్పనకు విశ్వవిద్యాలయం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఈ ప్రణాళికల అమలుకి సుమారు 1500 కోట్ల రూపాయల నిధులు అవసరమని జానయ్య అభిప్రాయపడ్డారు. ఈ నిధుల సమీకరణ కోసం నాబార్డ్ ద్వారా 850 కోట్ల రూపాయల ప్రత్యేక నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశామన్నారు. ఈ ప్రతిపాదనల ప్రతిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. చిన్నారెడ్డి గారికి ఉపకులపతి అందించి సహకరించవలసిందిగా కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి 465 కోట్ల ప్రత్యేక సాయం కోసం మరో ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని అల్దాస్ జానయ్య తెలిపారు. ఆ ప్రతిపాదన ప్రతిని గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి అందించి తోడ్పాటు అందించవలసిందిగా ఉపకులపతి కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎంపీ ఈటెల రాజేందర్

తెలంగాణ సాధన కోసం జయశంకర్ చేసిన కృషి అసమానమన్నారు. ఆయన ఆశయాలు అయిన నీళ్లు, నిధులు, నియామకాల సాధన కోసం మనమందరం కృషి చేయాలన్నారు. పూర్వ విద్యార్థిగా ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిరంతరం సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వ్యవసాయ విశ్వవిద్యాలయం లో 70 శాతం అమ్మాయిలు విద్యను అభ్యసించడం ఆహ్వానించదగినదన్నారు. విద్యా ప్రమాణాలు ఇంకా మెరుగుపరుచుకొని, ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలోని ప్రథమ స్థానంలో నిలవాలని చిన్నారెడ్డి ఆకాంక్షించారు. మూడు తరాల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన జయశంకర్ కోరుకున్న తెలంగాణ నేడు కాస్త ఒడిదుడుకులతో పయనిస్తుందని ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. అన్ని వర్గాల తెలంగాణ సాధన జయశంకర్ లక్ష్యమనీ, అందుకు మనమందరమూ కృషి చేయాలన్నారు. వ్యవసాయం అనేది సమాజానికి గుండెకాయ లాంటిదన్నారు. అశేష ప్రజానీకానికి సేవలందించి అందరికీ అన్నం పెట్టే ఈ వ్యవసాయ రంగానికి మరింత తోడ్పాటు అందించాల్సి ఉ ందన్నారు. విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు అనేకం అద్భుత ఆదరణ పొందాయని రాజేందర్ పేర్కొన్నారు. నిరంతర పరిశోధనలు చేస్తూ వాటిని రైతాంగం వద్దకి తీసుకెళ్లాలని ఆయన శాస్త్రవేత్తలకి సూచించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాను ఎల్లపుడు తోడ్పడతానని రాజేందర్ హామీ ఇచ్చారు. తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు వ్యవసాయ విశ్వవిద్యాలయం లో తొలి జయశంకర్ స్మారకోపన్యాసం ఇచ్చారు. సమ్మిళిత, సమాన అభివృద్ధిని జయశంకర్ కోరుకున్నారని ఆయన వివరించారు. తెలంగాణ సాధన కోసం ఆయన దేశంలోని అన్ని వేదికల్లోనూ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. వాతావరణ మార్పులు, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం తదితరాల వల్ల ఎదురవుతున్న సవాళ్లని అధిగమించడానికి విశ్వవిద్యాలయాలు కృషి చేయాలన్నారు. నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీలు, వంగడాలని సన్న, చిన్న కారు, మధ్యతరగతి రైతాంగానికి అందుబాటులోకి తీసుకురావడానికి విశ్వవిద్యాలయం పనిచేయాలని విశ్వేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు గత రెండేళ్లుగా ఉపకులపతి చేపట్టిన సంస్కరణలని వివరించారు. విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల అంశాలను పరిష్కరించడానికి సహకరించవలసిందిగా అతిథుల్ని కోరారు. అనంతరం అతిథుల్ని విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సి. హెచ్. వేణుగోపాల రెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాం తదితరులు



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకులు పాశం మధుసూదన్ రెడ్డి, గుర్రంపల్లి యాదగిరి లు





ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మాట్లాడుతున్న టాసా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్లా సౌజన్య

## తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్

**బుద్వేల్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం) :**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టాసా) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాసా ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలైన న్యాయం, సమానత్వం, స్వాభిమానం స్ఫూర్తితో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన, పరిశోధన, ఇతర ఉద్యోగుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని టాసా నాయకులు విజ్ఞప్తి చేశారు. . నాణ్యమైన విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల బలోపేతానికి నియామకాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు., పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న స్టైపెండ్‌ను కాలానుగుణంగా పెంచి సవరించాలని కోరారు. . వ్యవసాయ విద్య, పరిశోధనల వైపు యువతను మరింతగా ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. బోధనా సిబ్బందికి చెల్లించాల్సిన పెండింగ్ ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని టాసా ప్రతినిధులు డిమాండ్ చేశారు. . ఉద్యోగుల న్యాయమైన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించడం వారి మనోబలాన్ని పెంపొందించడమే కాకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొంది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని కూడా టాసా కోరింది. దీనివల్ల అనుభవజ్ఞులైన అధ్యాపకులు, శాస్త్రవేత్తల సేవలను మరింత కాలం వినియోగించుకునే అవకాశం కలుగుతుందని తెలిపింది. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అంటే విశ్వవిద్యాలయంలో విద్య, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయడమేనని టాసా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్లా సౌజన్య అభిప్రాయ పడ్డారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి



ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

## రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం):**

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి గురువారం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జయశంకర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన దిశా నిర్దేశం,నిబద్ధత, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ఆయా విభాలకు చెందిన అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు మౌలిక సదుపాయాలు పెంపొందిస్తున్నాం: సి ఈ పాండియా నాయక్

**రాజేంద్రనగర్, ఆగస్టు 6(నమస్తే ఉదయం)**

విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయం లేకుండా మౌలిక సదుపాయాలు పెంపొందిస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ ఆర్ఆర్ జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్ అన్నారు. గురువారం శివరాం పల్లి లోని నేషనల్ పోలీస్ అకాడమీ సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 8 ఏంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త 16 ఏంవిఏ యూనిట్‌ను ఎస్ ఈ శ్రీరామ్మోహన్, రాజేంద్రనగర్ డి ఈ పి రత్నాకర్ రావు, చంద్రశేఖర్, భాస్కర్ రావు లతో కలిసి ఏర్పాటు చేస్తూ, సామర్థ్య పెంపును విజయవంతంగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యుత్ విశ్వసనీయతను బలోపేతం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యుత్ నెట్‌వర్క్ అంతటా వోల్టేజ్ ప్రొఫైల్‌ను ఆప్టిమైజ్ చేయడానికి రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్ట్ స్థానిక సరఫరా పరిమితులను విజయవంతంగా తగ్గిస్తుంది, తద్వారా మెరుగైన సేవా నాణ్యతతో సుమారు 15,000 మంది వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. సామర్థ్యం పెంచిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లవల్ల హసన్ నగర్, శాస్త్రిపురం కాలనీ, కింగ్స్ కాలనీ, శివరాంపల్లి, నూర్ కాలనీ వినియోగదారులకు ఎంతో దోహదపడనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు సుధాకర్ బాబు, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బంగారు భవిష్యత్తుకు పునాది

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన..శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే మహా మంత్రమని ఐసీడీఎస్ అధికారులు సూచన..

**రాజేంద్రనగర్,ఆగస్టు06(నమస్తే ఉదయం)**

"తల్లిపాలు - బంగారు భవిష్యత్తుకు పునాది" అనే సందేశంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి సెక్టార్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి దాసరి బస్తీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత,శిశు సంరక్షణ,తల్లి ఆరోగ్యంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్లు కోమలి,పద్మజ ముఖ్య అతిథులుగా హాజరై గర్భిణీలు,బాలింతలకు పలు సూచనలు చేశారు.శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత అవసరమని,పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల చిన్నారికి బలమైన ఆరోగ్య పునాది ఏర్పడుతుందని వివరించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తల్లులకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించేందుకు పండ్లు,కూరగాయలు, పప్పులు,ఔషధ పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.తల్లి తీసుకునే ఆహారం,బిడ్డ ఎదుగుదలపై దాని ప్రభావం గురించి వివరించారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ.."పుట్టిన వెంటనే మొదటి గంటలో తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది.తల్లిపాలు బిడ్డకు తొలి టీకా లాంటివి"అని తెలిపారు."పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని,వేరే ఆహారం లేదా నీరు అవసరం లేదని తెలిపారు.తల్లిపాలలోనే శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు,విటమిన్లు, ఖనిజ లవణాలు,రోగనిరోధక శక్తి సమృద్ధిగా ఉంటాయని వివరించారు.తల్లిపాలు తాగే పిల్లల్లో అంటువ్యాధులు,పోషకాహార లోపం,జీర్ణ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని,వారి శారీరక,మానసిక ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. ప్రసవం తర్వాత తల్లులు కూడా సమతుల్య ఆహారం తీసుకుంటూ, వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.ప్రతి తల్లి తన బిడ్డకు కనీసం రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అందించేందుకు ప్రయత్నించాలని,దీంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడిన వారవుతారని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ,శిశు సంరక్షణ పద్ధతులు,తల్లి ఆరోగ్య పరిరక్షణ,పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.చివరగా పాల్గొన్న గర్భిణీలు,బాలింతలకు ఆరోగ్యపరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి దాసరి బస్తీ అంగన్వాడీ కేంద్రం టీచర్లు టి.సుమిత్ర,టి.అనిత,కె.వకుల,వై.సబిత,మాధవి,సీత,అనిత,సాయి ప్రసన్న,సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణీలు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

# నాకు ప్రాణ హాని ఉంది: సంతోష్ గౌడ్

## రక్షణ కల్పించాలని పోలీసులకు విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,ఆగస్టు 6(నమస్తే ఉదయం)**



కాటేధాన్ కు చెందిన సంతోష్ గౌడ్ అనే యువకుడు తనకు ప్రాణహాని ఉందని ఆరోపణ చేశాడు. మనికొండ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంతోష్ గౌడ్ మాట్లాడుతూ, తన తండ్రి ప్రకాష్ గౌడ్ నుంచే తనకు ప్రాణహాని ఉందని ఆరోపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.తాను ప్రేమించిన యువతిని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో తమపై ఒత్తిళ్లు పెరిగాయని,ఏ క్షణమైనా తనను హత్య చేసే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు.తనతోపాటు తనకు కాబోయే భార్య కుటుంబ సభ్యులకు కూడా తక్షణ రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.ఈ మేరకు మీడియాతో మాట్లాడిన సంతోష్ గౌడ్ ఎమ్మెల్యేపై పలు సంచలన ఆరోపణలు చేశారు.తాను శ్రేయాషి అనే యువతిని ప్రేమిస్తున్నానని,జూలై 8న తమ నిశ్చితార్థం జరిగిందని తెలిపారు.ఈ విషయం తమ కుటుంబ సభ్యులతోపాటు యువతి కుటుంబ సభ్యులందరికీ ముందుగానే తెలుసని చెప్పారు.ప్రేమ వివాహానికి పూర్తి అంగీకారం లేకపోయినా,తన ఇష్టాన్ని గౌరవిస్తూ వివాహం చేసుకోవచ్చని కుటుంబ సభ్యులు చెప్పారని పేర్కొన్నారు.ఆ తర్వాత యువతి కుటుంబ సభ్యుల సమక్షంలో నిశ్చితార్థం పూర్తయ్యిందని తెలిపారు.నిశ్చితార్థం జరిగిన తర్వాత దాదాపు నెల రోజులుగా తాను యువతి ఇంట్లోనే ఉంటున్నానని,ఈ విషయం కూడా తమ కుటుంబ సభ్యులకు తెలిసే ఉందని అన్నారు.అయితే ఇన్ని రోజులు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయని వారు,అకస్మాత్తుగా యువతి ఇంటిపై దాడి జరగడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు.తమపై జరిగిన దాడి పూర్తిగా ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని సంతోష్ గౌడ్ ఆరోపించారు.సుమారు నలభై మంది ఒకేసారి ఇంటికి వచ్చి దాడికి పాల్పడ్డారని,ఇంటి తలుపులు పగులగొట్టడంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలను భయభ్రాంతులకు గురిచేశారని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు,ఆడియో రికార్డులు,ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కొన్ని ఆడియో రికార్డులను కూడా మీడియాకు వినిపించారు.ఆ రికార్డుల్లో కొందరిని తీసుకువచ్చి దాడి చేయాలనే విధంగా సంభాషణలు జరిగినట్లు ఆయన ఆరోపించారు.ఈ వ్యవహారం వెనుక తన తండ్రి ప్రకాష్ గౌడ్ ఉన్నారని కూడా ఆరోపించారు.అయితే ఈ ఆరోపణలపై ప్రకాష్ గౌడ్ స్పందన వెల్లడికాలేదు.తాము నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ,తమపై జరిగిన దాడికంటే ఇతర అంశాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారని సంతోష్ గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.తాను,తనకు కాబోయే భార్య ఇద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేశామని,తమ వద్ద ఉన్న ఆధారాలన్నింటినీ అధికారులకు అందజేశామని తెలిపారు.దాడికి గురైన తమ ఫిర్యాదుకు ప్రాధాన్యం ఇవ్వకుండా,ఇతరుల ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకోవడం బాధాకరమని అన్నారు.తనకు,తనకు కాబోయే భార్యకు,ఆమె కుటుంబ సభ్యులకు ప్రస్తుతం తీవ్ర ప్రాణహాని ఉందని సంతోష్ గౌడ్ ఆరోపించారు.తమకు ఏదైనా అపాయం జరిగితే దానికి బాధ్యులు ఎవరో ఇప్పటికే తాము అధికారులకు వివరించామని చెప్పారు.తమపై ఎలాంటి దాడి జరిగినా లేదా ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నా దానిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇక యువతి కుటుంబ సభ్యులు కూడా మీడియాతో మాట్లాడుతూ,తమపై వస్తున్న ఆర్థిక ఆరోపణలు అసత్యమని పేర్కొన్నారు.తమది రియల్ ఎస్టేట్ వ్యాపారమని,వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలు సహజమని,వాటిని వక్రీకరించి తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.తమ ఇంటిపై జరిగిన దాడి ఉద్దేశపూర్వకంగా జరిగిందని,తమ వద్ద ఉ న్న ఆడియోలు,వీడియోలు,ఇతర ఆధారాలను పోలీసులకు సమర్పించామని తెలిపారు.అలాగే ఈ వ్యవహారంపై పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. తమ కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొంటూ,ప్రభుత్వం,పోలీస్ శాఖ తక్షణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# అన్ని మతాల సారాంశం ఒక్కటే

### ప్రతి ఒక్కరూ పరమత సహనం పెంపొందించుకోవాలి

### బొల్లారంలో ఎలిం పవర్ చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**



అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని బిసి కాలనీలో నూతనంగా నిర్మించిన ఎలిం పవర్ చర్చిని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమ, మానవత్వమేనని పేర్కొన్నారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ వాటి అంతిమ లక్ష్యం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పటాన్చెరు నియోజకవర్గంలో మతసామరస్యం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చర్చి ప్రతినిధి చంద్రప్ప, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ... పటాన్ చెరు లో ఘనంగా జయంతి వేడుకలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**పటాన్ చెరు, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారీ వర్షం వస్తే...అంతేన??

### వాన నీళ్లతో నిండిన షాపులు.. నీళ్లలో నానిన ఎలక్ట్రానిక్ పరికరాలు

### వాన నీళ్లు పారేందుకు డ్రైనేజీ లేకపోవడంతో దుకాణాల్లోకి పొంగి పొర్లిన వాననీళ్లు

### మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి!

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షానికి వర్షపు నీరు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఓ షాపింగ్ కాంప్లెక్స్ లోకి పారాయి. దీంతో షాపుల్లోని పలు విలువైన వస్తువులు నీళ్లలో నానిపోయాయి. గద్వాల మున్సిపల్ అధికారులు గద్వాల పట్టణంలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. అయితే, ఆక్రమణలు తొలగించిన అనంతరం నీటి ప్రవాహానికి సరైన ప్రత్యామ్నాయ మార్గాలు గానీ ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన వర్షానికి రోడ్డు పై ఉన్న వాన నీళ్లు పొంగిపొర్లి పక్కనే ఉన్న దుకాణంలోకి వర్షపు నీరు చొచ్చుకెళ్లింది. దీనివల్ల దుకాణాలలోకి నీళ్లు చేరి ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసిపోయాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న రోడ్డులో ఎక్కడా వాన నీల్లు పోవడానికి మార్గం లేకపోవడంతో వాన నీళ్లు దుకాణాలలోకి వెళ్తున్నాయి. మున్సిపల్ అధికారులు మట్టి రాళ్లను తొలగించి యుద్ధ ప్రాతిపదిక న వర్షపు నీళ్లు పారేందుకు చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

## బీజేపీ రాష్ట్ర నాయకురాలు కె ఉమా మహేశ్వరి రెడ్డి నివాసంలో గోరింటాకు వేడుకలు





గోరింటాకు వేడుకలలో పాల్గొన్న మహిళా నాయకురాళ్ళు

**బుద్వేల్, ఆగస్టు 6 (నమస్తే ఉదయం) :**

ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టు కోవడం ఆనవాయితీ. అందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్ గూడ లో నివాసం ఉండే బీజేపీ రాష్ట్ర నాయకురాలు కె ఉమా మహేశ్వరి రెడ్డి నివాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. వర్షాలు పడుతున్న సందర్భంలో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదమున్న నేపధ్యంలో వ్యాధి నిరోధక శక్తి ని పెంపొందించడానికి గోరింటాకు పని చేస్తుందని చెబుతూ మహిళలందరూ గోరింటాకు పెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అన్నపురెడ్డి స్వర్ణలత భీమార్జున్ రెడ్డి, లావణ్య, పుష్ప కొంగల్ల,మీనాకుమారి,శ్రీలత కాడెం,సరిత, శకుంతల గుమ్మకొండ,భారతి,విజయ,అనిత,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు6(నమస్తే ఉదయం)**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు గురువారం ధరూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి మండల విద్యాధికారి రవీంద్ర బాబు, ప్రధానోపాధ్యాయురాలు రేవతి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు, ఎఫ్ఎల్ ఎన్, ఎఫ్ ఆర్ ఎస్, ఎండిఎం గురించి హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6(నమస్తే ఉదయం)**

అయిజ పట్టణంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు గురువారం ఎస్ఐ గురుస్వామి ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించగా ఎనిమిది మంది పేకటారాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 9,910 నగదు, 5 సెల్ ఫోన్లు, 5 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు.

## పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసుల దాడి

### తొమ్మిది మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

### నగదు, ఫోన్లు స్వాదీనం, కేసు నమోదు

**పటాన్ చెరు, ఆగస్టు 6 (నమస్తే ఉదయం):**

సంగారెడ్డి జిల్లా ఐడిఎ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరం పై ఎస్ఓటీ పోలీసులు దాడి చేసారు. ఐడిఏ బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలోని నిరుపయోగంగా ఉన్న ఓ పరిశ్రమలో పేకాట ఆడుతున్న సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు పదివేల రూపాయల నగదు, సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐడిఎ బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు

## ఆల్ ఇండియా యూత్ ఫౌండేషన్ లీగల్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎండీ అబ్దుల్ మోహిద్ ఖాన్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (నమస్తే ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఎండీ అబ్దుల్ మోహిద్ ఖాన్ "ఆల్ ఇండియా యూత్ ఫౌండేషన్" లీగల్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు వీరేందర్ సింగ్ అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు. అబ్దుల్ మొహీద్ ఖాన్ సమాజ సేవ పట్ల చూపిస్తున్న అంకితభావం, అనుభవాన్ని గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండీ అబ్దుల్ మోహిద్ ఖాన్ మాట్లాడుతూ:"నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆల్ ఇండియా యూత్ ఫౌండేషన్ జాతీయ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. యువజన సదీర్ఘ వికాసం, ఉపాధి, విద్య, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణతో పాటు న్యాయపరమైన అంశాల్లో నిరుపేదలకు, యువతకు అండగా ఉంటాను. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ విస్తరణకు, ఆశయాల సాధనకు శాయశక్తులా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు, స్థానిక నాయకులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## చేనేత మహిళా కార్మికల జీవితాల్లో వెలుగులు నింపాలి

### ఎంపీ డీకే అరుణ

### ఢిల్లీలో జరిగిన మహిళ సాధికారత పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హాజరైన ఎంపీ డీకే అరుణ.

**న్యూఢిల్లీ, ఆగస్టు6 (నమస్తే ఉదయం)**

టెక్స్టైల్ హ్యాండ్లూమ్ (చేనేత, జౌళి) రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ యనెక్స్ బిల్డింగ్ లో పార్లమెంటరీ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో చేనేత, జౌళి రంగాల మహిళల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. చేనేత, జౌళి పరిశ్రమల్లో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న మహిళా కార్మికులు, నేత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను నేరుగా తెలుసుకోవడం. ఈ రంగంలోని నిపుణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై మహిళల ఆర్థిక, ఆరోగ్య, సామాజిక ఇబ్బందులను కమిటీ దృష్టికి తెచ్చారు. చేనేత మగ్గాలపై గంటల తరబడి కూర్చోవడం వల్ల మహిళలు తీవ్రమైన వెన్నునొప్పి, కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వీరికి ప్రత్యేక వైద్య సదుపాయాలు అందించాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. దళారీల వ్యవస్థను అరికట్టి, మహిళా చేనేత కార్మికులకు నేరుగా మార్కెటింగ్ సదుపాయాలు , ముడిసరుకుపై రాయితీలు అందించాలని, శ్రమను తగ్గించేలా ఆధునిక మగ్గాలు, పరికరాలపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల, నారాయణపేట, పోచంపల్లి వంటి ప్రాంతాల్లో చేనేత రంగంపై వేలాది మంది మహిళలు ఆధారపడి ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర పథకాలు వీరికి మరింత వేగంగా అందేలా చూడాలని అన్నారు. మహిళా కార్మికుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ద్వారా వారి సమస్యలను అధ్యయనం చేస్తోందని అన్నారు. మహిళా నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048.
and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733